# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో ప్రతి అంశంపై చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- బాధితులకు పరిహారం విడుదలలో జాప్యం చేయొద్దు
- సివిల్ రైట్స్ డేలో అట్రాసిటీ చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలి
- కేసుల దర్యాప్తు, కోర్టు కేసుల ఫాలో అప్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- కలెక్టరేట్ లో జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశం



2 లో... ▸




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

బుధవారం | 12 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 5






# భూ రీ-సర్వేతో ప్రతి భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డులు

- ♦ జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్
- ♦ రైతుల సమక్షంలో పారదర్శకంగా హద్దుల.. నిర్ధారణ.. అక్కడికక్కడే విస్తీర్ణం వివరాలు
- ♦ రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు భద్రత
- ♦ సత్తుపల్లి నియోజకవర్గం బేతుపల్లి, నారాయణపురం, గంగారం గ్రామాలలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సత్తుపల్లి ఆగస్టు11(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ–సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డుల లోని లోపాలను ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా భూసమస్యలు పరిష్కారం కావలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గం లో మంగళవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. బేతుపల్లి రెవెన్యూ పరిధి లోని గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గంగారం గ్రామంలో పంట పొలాలలో గట్టు వెంబటి నడుచుకుంటూ వెళ్లి రైతుల సమక్షంలో నిర్వహిస్తున్న రీ సర్వే ను పరిశీలించారు. బేతుపల్లి, అనంతరం నారాయణపురం గ్రామాల్లో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియ పరిశీలించి రైతులతో కలెక్టర్ నేరుగా ముచ్చటించి సర్వే పై వారి అభిప్రాయాలను తెలుసుకొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో బేతుపల్లి రెవెన్యూ పరిధి లోని గంగారం, బేతుపల్లి నారాయణపురం,రామగోవిందపురం,యం.వి. పాలెం, రామనగర్, పాకాలగూడెం గ్రామాలలో సూమరు

మిగతా 2 లో... ▸

# బోనకల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ.?







- ముగ్గురు పోటీతో వాయిదా వేసిన నాయకులు
- డిప్యూటీ సీఎం భట్టి ఆశీస్సుల కోసం ఎదురుచూస్తున్న పోటీదారులు

**బోనకల్, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి):** బోనకల్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్ష పదవి కోసం ముగ్గురు మధ్య పోటీ నెలకొని ఉంది. సుమారు సంవత్సరం క్రితమే కాంగ్రెస్ బోనకల్ గ్రామ అధ్యక్షుడిగా తోటపల్లి స్వామిని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు కూడా జరుపుకున్నారు. గతంలోనే కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎంపికలు జరిగాయి. ఆ సమయంలో కొన్ని గ్రామాలలో మాత్రమే గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. అయితే ఆ సమయంలో పాతవారినే తిరిగి ఎన్నుకున్నారు. దీంతో కాంగ్రెస్ అధిష్టాన వర్గం కొత్త వారిని మాత్రమే గ్రామ అధ్యక్షులుగా ఎన్నుకోవాలని స్పష్టం చేశారు. ఇటీవల కాంగ్రెస్ అధిష్టాన వర్గం వెంటనే గ్రామ కమిటీల నియామకం పూర్తిచేయాలని ఆదేశించిన సంగతి తెలిసింది. అయితే బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో మండల వ్యాప్తంగా నాయకులు హాజరయ్యారు. మండల వ్యాప్తంగా గ్రామ కమిటీల ఎన్నికల

మిగతా 2 లో... ▸

# 15.7. కేజీల గంజాయి పట్టివేత



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం ప్రాంతానికి రైల్లో గంజాయి వస్తుందనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ సి అండ్ డి టీములు ఖమ్మానికి వెళ్లాయి. మోతి నగర్ సమీపంలో ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో అనుమానస్పదంగా కనిపించినటువంటి సంచుల్లో ఉన్నగంజాయిని పట్టుకున్నారు. పట్టుకున్న గంజాయిని తూకం వేయగా 15.7 కేజీలుగా ఉందని అంచనా వేశారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 8 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని తీసుకువచ్చిన వ్యక్తులు మాత్రం ఎవరు అనేది తెలియ రాలేదు. దీంతో పట్టుకున్నటువంటి గంజాయిని ఖమ్మం టు ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సి అండ్ డి ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ సి ఐ లు వెంకటేశ్వర్లు నాగరాజులు తెలిపారు.

# బహిరంగంగానే రేషన్ బియ్యం కొనుగోళ్లు, అమ్మకాలు

- తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులకు డిమాండ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి సరఫరా చేస్తున్న ఉచిత రేషన్ బియ్యం దందా బహిరంగంగానే సాగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గ్రామాల్లో,పట్టణాల్లో కొందరు లబ్దిదారులు రేషన్ షాపుల నుంచే నేరుగా బియ్యం తెచ్చి దళారులకు,చివరికి చౌక ధరల దుకాణదారులకే అమ్ముకుంటున్నారు.ఆటోలు, వ్యాన్లు టీవీఎస్ మోపెడు వేసుకుని మరీ వీధుల వెంట తిరుగుతూ బహిరంగంగా బియ్యం కొనుగోలు




చేస్తున్నా పౌరసరఫరాల శాఖ, రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రధాన సమస్యలు,క్షేత్రస్థాయి పరిస్థితులు

బహిరంగ కొనుగోళ్లు: రూపాయికి తెచ్చిన బియ్యాన్ని లబ్ధిదారుల నుండి రూ. 10 కిలో చొప్పున దళారులు బహిరంగంగా కొనుగోలు చేసి పక్క రాష్ట్రాలకు, పౌల్ట్రీ ఫారాలకు తరలిస్తున్నారు.

కార్డుల దుర్వినియోగం: ఎన్నో పోరాటాల తర్వాత

మిగతా 2 లో... ▸

## బోనకల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ.?

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలో బోనకల్ గ్రామ కమిటీ నిక్కాడా మార్చాలని కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకత్వాన్ని పట్టుపట్టారు. దీంతో మండల నాయకత్వం బోనకల్ కాంగ్రెస్ నాయకుల కార్యకర్తలతో స్థానిక శ్రీ దుర్గా పిక్సర్ ప్యాలెస్ నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన గ్రామ కమిటీని తిరిగి ఎన్నుకోవాలని పట్టుపట్టారు. దీంతో ప్రధానంగా ముగ్గురు గ్రామ అధ్యక్ష పదవి కోసం రేసులోకి దిగారు. ప్రస్తుతం కాంగ్రెస్ బోనకల్ గ్రామ అధ్యక్షుడిగా కొనసాగుతున్న తోటపల్లి స్వామి, గుగులోత్ చందు, మోర్ల వంశీ కృష్ణ పోటీకి వచ్చారు. దీంతో మండల కాంగ్రెస్ అధిష్టానం ముగ్గురు పోటీలోకి రావడంతో మండల కాంగ్రెస్ నాయకులు తల పట్టుకున్నారు. ముగ్గుల మధ్య తీవ్ర వర్గ పోరు నెలకొనడంతో ఏటువంటి నిర్ణయం చేయకుండానే మండల అధినాయకత్వం వాయిదా వేసింది. దీనితో బోనకల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష పదవి రచవతరంగా మారింది. గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందో తెలియని పరిస్థితి.? డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆశీస్సులు ఎవరికి దక్కనున్నాయి.? ఎదురుచూస్తున్న ముగ్గురు పోటీదారులు. చివరికి ఏం జరుగుతుందో చూడాలి.?

## బహిరంగంగానే రేషన్ బియ్యం కొనుగోళ్లు, అమ్మకాలు

(మొదటి పేజీ తరువాయి...)

సాధించుకున్న రేషన్ కార్డులను కొందరు ఉపాధి మార్గంగా మార్చుకోవడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే.

నిజమైన పేదలకు అన్యాయం: ఏళ్ల తరబడి కొత్త రేషన్ కార్డుల కోసం వేచి చూస్తున్న నిరుపేదలకు కార్డులు అందడం లేదు, మరోవైపు కార్డులు ఉన్న లబ్ధిదారులు బియ్యాన్ని వ్యాపార వస్తువుగా మారుస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం: తనిఖీలు చేపట్టాల్సిన అధికారులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కంటితుడుపు చర్యలతో సరిపెడుతుండటంతో అక్రమార్కులకు భయం లేకుండా పోయింది.

కార్డుల రద్దు: రేషన్ బియ్యం అమ్ముకుంటున్న లబ్ధిదారులను గుర్తించి రేషన్ కార్డులను తక్షణమే రద్దు చేయాలి.అర్హులకు నూతన కార్డులు: రద్దు చేసిన కార్డుల స్థానంలో, నిజంగా ఆహార భద్రత అవసరమైన నిరుపేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి.

దళారులు, డీలర్లపై చర్యలు: బహిరంగంగా బియ్యం కొనుగోలు చేసే దళారులపై, తిరిగి బియ్యం తీసుకునే రేషన్ డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేయాలి.

నిఘా బృందాల ఏర్పాటు: రేషన్ పంపిణీ సమయంలో గ్రామాల్లో,పట్టణాల్లో పౌరసరఫరాల శాఖ ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు తీవ్రతరం చేయాలి.సరఫరా అవుతున్న పీడీఎస్ బియ్యం పేదల కడుపు నింపాలే తప్ప దళారుల జేబులు నింపకూడదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి బియ్యం అక్రమ రవాణాను, అమ్మకాలను అరికట్టాలని నిజమేనా రేషన్ లబ్ధిదారులు కోరుతున్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**సత్తుపల్లి ఆగస్టు11(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ కార్యాలయం పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు, భోజనాలను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మంగళవారం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి,ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు, భోజనాలు ఏర్పాటు చేసి,వారితో కలిసి సహ పంక్తి భోజనం చేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## భూ రీ-సర్వేతో ప్రతి భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి...)



12 వేల ఎకరాలకు భూ సర్వే కొనసాగుతుందని, 10టీమ్ లలో ఇప్పటి వరకు 4 వేల ఎకరాల రైతుల భూములను రీ సర్వే పూర్తి చేశామని కలెక్టర్ వివరించారు. ప్రతి మనిషికి అధార్ లాగా అధునిక యాంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం తో చేసున్న భూ సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డు ఉంటుందని తెలిపారు. గ్రామంలోని రైతులకు గతంలో కొంత మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం, అన్లైన్ ప్రక్రియలో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి భూమిపై ఉన్న విస్తీర్ణానికి తేడాలు ఉండడం వంటి అనేక సమస్యలు రైతులు ఎదుర్కుంటున్న వారికి, అలాగే ఉన్న భూ విస్తీర్ణము కొంతమందికి తక్కువగా నమోదు కాగా, మరి కొందరికి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా అలాంటి అన్ని లోపాలను రీ సర్వే ద్వారా సరిచేస్తామని అన్నారు.గ్రామంలోనీ ప్రతి రైతుకు 48 గంటల ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు.

భూ సర్వే కు నోటీసు ఇచ్చిన రైతులు వారి కుటుంబంలో భూ హక్కదారులు, పట్టా పాస్ బుక్ లో భూమి ఉన్న వారు అందరూ తప్పకుండా స్వయంగా సర్వేకు వచ్చి పూర్తి వివరాలు తెలియజేసి, సహకరించాలని కలెక్టర్ కోరారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని చెప్పారు. రైతులకు సందేహం ఉన్న మరొక్కసారి, రైతులు విశ్వసించే వరకు పారదర్శకంగా భూ రీ సర్వే చేసి వారితో స్వయంగా ఉన్న భూమి విస్తీర్ణముకు సంతకం కూడా తీసుకుంటామని అన్నారు.

భూ రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారిని సమక్షంలో జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని నమ్మకంతో భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.

సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, వివరాలను గ్రామ పంచాయతీ, తహసీల్దారు కార్యాలయాలలో నోటీస్ బోర్డులో ఉంచుతామని, ఏలాంటి అభ్యంతరాలు ఉన్న గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సత్తుపల్లి తహసీల్దారు సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ లు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో ప్రతి అంశంపై చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- బాధితులకు పరిహారం విడుదలలో జాప్యం చేయొద్దు
- సివిల్ రైట్స్ డేలో అట్రాసిటీ చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలి
- కేసుల దర్యాప్తు, కోర్టు కేసుల ఫాలో అప్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- కలెక్టరేట్ లో జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుకు సంబంధించి జిల్లా, మండల, గ్రామ స్థాయిలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు.జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.సమావేశంలో కమిటీ సభ్యులు ప్రస్తావించిన ప్రతి అంశంపై సంబంధిత అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకుని యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేశారు.ప్రతి నెల మండల స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రతి మండలంలో కనీసం 100 మంది పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ గుర్తింపు కార్డులు కేవలం సభ్యుల గుర్తింపు కోసం మాత్రమేనని, ఎలాంటి ప్రోటోకాల్ లేదా ప్రాధాన్యత కల్పించేందుకు కాదని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు సివిల్ రైట్స్ డే కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు.మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమకు తెలిసిన ఎవరైనా మాదకద్రవ్యాల వంటి కొత్త అలవాట్లకు గురైతే అధికారులకు సమాచారం అందించాలని, అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎస్సీ,ఎస్టీ కమిషన్ పాఠశాలలను సందర్శించి చేసిన సిఫార్సులను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు అవసరమైన సిఫార్సులు, నివేదికలను అందించాలని సూచించారు.పేదలు, అణగారిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని కలెక్టర్ తెలిపారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే అర్హులైన బాధితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీసుల విచారణ పూర్తై నివేదిక అందిన తర్వాత ఏ ఫైలును పెండింగ్‌లో ఉంచరాదని, పరిహారం ఫైళ్లను ప్రాధాన్యత ప్రాతిపదికన వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద నమోదైన అన్ని కేసుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. కోర్టుల్లో ఉన్న అన్ని కేసులను సమర్థవంతంగా ఫాలోఅప్ చేయాలని, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.సిపి సునీల్ దత్ మాట్లాడుతూ 2026 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద 62 ఫిర్యాదులు అందాయని తెలిపారు. విచారణ అనంతరం 9 ఫిర్యాదులు తప్పుడు ఫిర్యాదులుగా తేలాయని, 53 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టానికి సంబంధించిన కేసుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేసి, కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాలో 101 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు బీఏఎస్ పథకాన్ని విస్తరించినందుకు జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయలక్షి , ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి ముజాహిద్,డిఆర్డిఓ శ్రీరామ్,డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు,హౌసింగ్ పీడీ శ్రీనివాస్,డి.డబ్ల్యు.ఓ,కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు,సంబంధిత కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అందరి ఆధార అభిమానంతో మరో ముందడుగు

- కార్తికేయ సెల్ పాయింట్ 7వ వార్షికోత్సవం
- నాణ్యతకు నమ్మకానికి కార్తికేయ సెల్ పాయింట్
- కస్టమర్లే మా దేవుళ్ళు, మీ రాకే మా విజయం
- ప్రొప్రైటర్ బొజ్జ వినోద్ కుమార్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో నాణ్యతకు,నమ్మకానికి ప్రామాణికంగా నిలిచిన ప్రముఖ మొబైల్ విక్రయ సంస్థ 'కార్తికేయ సెల్ పాయింట్' విజయవంతంగా ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకుని, ఏడో వసంతంలోకి సంతోషంగా అడుగుపెడుతోంది. ఈ శుభసందర్భంగా సంస్థ యాజమాన్యం ఖమ్మం పట్టణ ప్రజలకు, తమను ఆదరిస్తున్న కస్టమర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. కార్తికేయ సెల్ పాయింట్ ప్రస్థానంలో కస్టమర్ల ఆశీస్సులు, నమ్మకమే ప్రధాన బలమని,కస్టమర్ల ప్రోత్సాహంతోనే ఈ రోజు నగరంలో అగ్రగామిగా నిలవగలిగామని నిర్వాహకులు పేర్కొన్నారు.

పోటీ ప్రపంచంలో అగ్రస్థానం: రోజు రోజుకు వేగంగా మారుతున్న సెల్ఫోన్ సాంకేతిక పోటీ ప్రపంచంలో కార్తికేయ సెల్ పాయింట్ ఎప్పటికప్పుడు కొత్త మోడళ్లను, వినూత్న సేవలను అందిస్తూ వినియోగదారుల మనసు గెలుచుకుంది.

ఒకే చోట అన్ని బ్రాండ్లు: ఆపిల్, శామ్ సంగ్,వన్ ప్లస్,షియోమి,రియల్ మీ, వివో, ఒప్పో వంటి ప్రముఖ బ్రాండ్ల సెల్ ఫోన్లన్నీ అందరికీ అందుబాటు ధరలలో ఒకే ప్రాంగణంలో లభిస్తాయి.

సులువైన జీరో ఫైనాన్స్ వసతి: సామాన్య,మధ్యతరగతి ప్రజలకు అనుకూలంగా ఉండేలా జీరో శాతం వడ్డీ,జీరో డౌన్ పేమెంట్ ఫైనాన్స్ సదుపాయాలు బజాజ్, హోమ్ క్రెడిట్ ,టీవీఎస్ వంటి అన్ని రకాల ఫైనాన్స్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

నమ్మకమైన రిపేర్ అండ్ సర్వీసింగ్: కేవలం సేల్స్ మాత్రమే కాకుండా,నైపుణ్యం కలిగిన టెక్నీషియన్లతో వేగవంతమైన మరియు నమ్మకమైన మొబైల్ సర్వీసింగ్ అందించడమే సంస్థ యొక్క ప్రత్యేకత.

విశాలమైన రూమ్స్ : వినియోగదారులు ప్రశాంతంగా,అనుకూలంగా షాపింగ్ చేసేందుకు వీలుగా విశాలమైన, అన్ని సౌకర్యాలు ఉన్న రూమ్స్ ఏర్పాటు చేశారు.

కస్టమర్లే మా దేవుడు': "కస్టమర్లే మా దేవుళ్ళు" అనే సూత్రాన్ని బలంగా నమ్ముతూ, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఉత్పత్తులు, అత్యుత్తమ ఆఫ్టర్-సేల్స్ సర్వీస్ అందించడమే మా ప్రథమ కర్తవ్యం అని యాజమాన్యం స్పష్టం చేసింది.

7వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు,బహుమతులు కూడా వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు.

మా చిరునామా: కార్తికేయ సెల్ పాయింట్, పాత మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా, ఖమ్మం. సెల్ నెంబర్ 6281593606.

# అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ డాక్టర్ మట్టా

- లక్ష లీటర్ల వాటర్ ట్యాంకును ప్రారంభించిన మట్టా



**సత్తుపల్లి ఆగస్టు 11(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు లో నీటి సమస్య ఇబ్బంది ఉందని తెలుసుకొని, లక్ష లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి, మంగళవారం రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి, పచ్చదనానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ పార్టీ అని, ఈ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం పట్ల 2.3.4,15,16 వార్డులకు తాగునీటి ఇబ్బంది ఉండదని, ప్రజలకు వినియోగించుకునేందుకు నీటి సౌకర్యం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కౌన్సిలర్లు,వార్డు ప్రజలు, కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

# ఉత్సాహవంతంగా స్పెల్ బి కార్యక్రమం




**మధిర, ప్రజాజ్యోతి** పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి లో మంగళ వారం స్పెల్ బి కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు తోట నరసింహం అధ్యక్షతన నిర్వహించారు బూసా కోటేశ్వరావు పర్యవేక్షణలో ఈ స్పెల్ బి ఎంతో ఉత్సాహంగా కొనసాగింది. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగింది. ఇంగ్లీష్ లాంగ్వేజ్ లో మంచి ఒకాబులరీని నిర్మించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు తెలియజేశారు. ఇంగ్లీష్ లో మంచి పట్టు సాధించడం కోసం విద్యార్థులంతా ఇంగ్లీష్ పదజాలంపై మంచి పట్టు సాధించి భవిష్యత్తులో నైపుణ్యంతో కూడిన వ్యక్తులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, జ్ఞానేశ్వరాచారి, కంచిపోగు ఆదాం ,పైడిపల్లి కిషోర్, రామచంద్రరావు, సంధ్యాలక్ష్మి, శైలజ, మాధవి, శ్రీదేవి, సుష్మ మాధురి, సాములు, మల్లికార్జున శర్మ, మాధవరావు లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రాజీవ్ నగర్ లో ఎమ్మెల్యే రాగమయి జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి ఆగస్టు 11(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధి లోని రాజీవ్ నగర్, 7వ వార్డులో వార్డు కౌన్సిలర్ నసీమా షరీఫ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు సందర్భంగా మంగళవారం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యేగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి,అభివృద్ధి వైపు దూసుకుపోతున్నారని, ప్రజలకు ఏమి కావాలో ఆలోచిస్తూ, ప్రణాళికను సిద్ధం చేస్తూ,అభివృద్ధికి చిరునామాగా పరిపాల సాగిస్తున్నారని, ఇలాంటి ఎమ్మెల్యే మనకు ఉండటం, అభివృద్ధికి ఇబ్బంది లేకుండా ఉండటం,మన అదృష్టమని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు రామారావు, సారధి, సూర్య, సురేష్, అబ్దుల్లా, స్వప్న, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పనులను పరిశీలించిన సీఈ వాసంతి

- బండారు నరసింహారావు



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మండల పరిధిలోని మామునూరు గ్రామంలో కట్లేరు కాలువపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఇరిగేషన్ సీఈ వాసంతి మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు కట్టలేరు ఆనకట్ట ఆధునీకరణలో భాగంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కృషితో మంజూరి చేసిన పనులను సంబంధిత శాఖ అధికారులతో కలిసి కాలువ లైనింగ్ మరియు కాలు పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను మంగళ వారం పరిశీలించారు.అనంతరం రైతుల కోరిక మేరకు ఎడమ, కుడి కాలువల్లో అక్కడక్కడ పశువులు ఎక్కి దిగుటకు ర్యాంపులు,అలాగే తూములకు సరిగ్గా నీరు ఎక్కుటకు కావలసినటువంటి డ్రాప్ల నిర్మించాలని సి ఈ వాసంతి ని కోరగా ఆయా ప్రాంతాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీకాంత్,ఈ ఈ మధు,డి ఈ సాంబయ్య, ఏ ఈ లు వనిజ, రాజేశ్వరరావు, రాము, వంశి సర్పంచ్ లు షేక్ పెద్ద బాబు సాహెబ్,బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి,కామసాని శ్రీనివాస్ రెడ్డి,మారబత్తుల స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాగమయి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం

**కల్లూరు ఆగస్టు 11: ప్రజా జ్యోతి** కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించేందుకు 250 స్టీల్ ప్లేట్లు, గ్లాసులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు సహకారంతో పసుమర్తి సతీష్ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు విరాళంగా అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తుందని విద్యార్థులకు భోజన వసతి మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు ప్లేట్లు గ్లాసులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోట్రూ అర్జున్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, కళాశాల అధ్యాపకులు వేముల శేఖర్, కౌన్సిలర్లు దాసరి సుధారాణి, భూక్య రాంబాయి, యాస నాగమణి శ్రీకాంత్, ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, మరియు పసుమర్తి రాంబాబు, దోసపాటి శ్రీనివాసరావు, అనుమోలు శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యువ ఆపదమిత్ర శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

- ఆపత్కాలంలో సామాజిక బాధ్యతతో బాధితులకు అండగా నిలబడండి - మద్దుల వెంకట రాంబాబు- జిల్లా యువ అధికారి,మేరా యువ భారత్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ మరియు మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యువ ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా సామాజిక స్పృహ కల్గిన యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లుగా మేరా యువ భారత్ ఖమ్మం జిల్లా యువ అధికారి మద్దుల వెంకట రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు.సమాజం వరదలు,కరువు, భూకంపాలు, కరోనా వంటి విపత్కర సమయంలో ఆపత్కాలంలో ఉన్నప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి భద్రతా దళాలకు అండగా ఉండటానికి యువతను సుశిక్షితులను చేసే అద్భుతమైన కార్యక్రమం ఇదని వెల్లడించారు.వారం రోజుల పాటు 6వ బెటాలియన్ టీజీఎస్పీ చాతకొండ, భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే ఈ శిక్షణ శిబిరం అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని,ఆపత్కాలంలో ఉపయోగకరంగా ఉండే ఒక ఎమర్జెన్సీ కిట్ తో పాటు, శిక్షణ పొందినట్లు ప్రభుత్వ సర్టిఫికెట్ కూడా ఇస్తుందని తెలిపారు.దరఖాస్తు చేసుకోవాల్సిన వారి అర్హతలు ప్రభుత్వం జారీచేసిన అడ్రెస్స్ ప్రూఫ్ లో ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వారై ఉండాలి.వయస్సు 18 – 40 ఏళ్ల మధ్యలో ఉండాలి.విద్యార్హత కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉండాలి. దరఖాస్తుకు ఈ నెల 25 చివరి తేది.గ్రామాల్లోని యువత, విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు పెద్దఎత్తున నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మా అడ్రస్ పాత బస్టాండ్ సమీపంలో మై భారత్ (నెహ్రూ యువ కేంద్రం )కార్యాలయం, సెల్ నెంబర్ 91773 29258, ఖమ్మం.

## నేడు హర్ ఘర్ తీరంగ ర్యాలీ, నీ జయప్రదం చేయండి..

- బిజెపి మండల నాయకుడు పాగర్తి సుధాకర్..



**నెలకొండపల్లి, ఆగస్టు 11 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని, పొట్టి శ్రీరాములు ప్రధాన సెంటర్లో జరుగు హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమం ను నేటి ఉదయం జరుగును కావున మండల ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని సుధాకర్ కోరారు . ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు.. కొండపల్లి శ్రీధర్ రెడ్డి. మరియు పాలేరు నియోజకవర్గం తిరంగా ర్యాలీ ఇన్చార్జ్ అనంత ఉపేందర్ గౌడ్, మరియు మండల పార్టీ అధ్యక్షులు పగటి సుధాకర్ అధ్యక్షతన జరుగు హర్ ఘర్ తిరంగా ర్యాలీని జయప్రదం చేయగలరని, మంగాపురం తండా మల్లికార్జున్ , సుధాకర్,కోరారు.

## 1వ వార్డులో దోమల మందు కొట్టించిన కౌన్సిలర్ దోర్నాల శిరీష–వెంకటరవి



**మధిరప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో దోమల బెడద పెరిగింది. దీంతో దోమల ద్వారా వ్యాప్తి చెందే విషజ్వరాలను అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని 1వ వార్డు ప్రజలు కోరారు. వార్డు ప్రజల సమస్యను గుర్తించిన 1వ వార్డు కౌన్సిలర్ దోర్నాల శిరీష–వెంకటరవి వెంటనే స్పందించి, ఈ విషయాన్ని మధిర మున్సిపల్ చైర్పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. చైర్పర్సన్ సామినేని సుజాత చొరవతో మున్సిపల్ సిబ్బంది ద్వారా 1వ వార్డులో మంగళ వారం దోమల మందు కొట్టించే కార్యక్రమాన్ని చేపట్టారు. దోమల మందును కొట్టించి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సమస్యపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడంపై వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేసినారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత కి, 1వ వార్డు కౌన్సిలర్ దోర్నాల శిరీష–వెంకటరవి కి వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామని కౌన్సిలర్ దోర్నాల శిరీష–వెంకటరవి తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి

- వీధి వీధి దోమల మందు, స్ప్రే చేపించిన
- సర్పంచ్ ధీరావత్ అశోక రాణి.





**నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రజా జ్యోతి :** వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్న నేపథ్యంలో మండలంలోని మంగాపురం తండా గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని అన్ని వీధులు, కాలనీలు, మురుగు కాలువలు, చెత్త పేరుకుపోయే ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు దోమల నివారణ కోసం విస్తృతంగా ఫాగింగ్ నిర్వహిస్తున్నారు .గ్రామ సర్పంచ్ ధీరావత్ అశోక రాణి స్వయంగా గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఎక్కడా చెత్త పేరుకు పోకుండా వెంటనే తొలగించాలని, మురుగు కాలువలను పూర్తిగా శుభ్రం చేయాలని, నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే తొలగించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దోమల ఉత్పత్తికి అనుకూలంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. గ్రామంలో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధులు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో ఫాగింగ్ చేపట్టారు. దీంతో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామని గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ అశోక రాణి మాట్లాడుతూ..గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కుండీలు, డబ్బాలు, నీరు నిల్వ ఉండే పాత్రలు ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తూ ఇంటి పరిసరాలను శుభ్రపరచాలని కోరారు.అదే విధంగా జ్వరం, ఒళ్లునొప్పులు, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే స్వయంగా మందులు వాడకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల సహకారంతో మంగాపురం గ్రామం ను పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె తెలిపారు.గ్రామస్థులు కూడా గ్రామపంచాయతీ చేపడుతున్న పారిశుద్ధ్య చర్యలను అభినందిస్తూ, డెంగ్యూ నివారణలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే దోమల వ్యాప్తిని పూర్తిగా నియంత్రించవచ్చని అభిప్రాయపడ్డారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చింతచెరువు భిక్షంకు రూ.4 లక్షల ఎల్ఓసీ



**ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ: 12వ వార్డు పెద వెంకటగిరికి చెందిన చింతచెరువు భిక్షం అనారోగ్యంతో హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించేందుకు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు చొరవ తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కృషితో భిక్షంకు తాజాగా రూ.4 లక్షల విలువైన ఎల్ఓసీ అందజేశారు. దీంతో ఇప్పటివరకు ఆయనకు మొత్తం రూ.11 లక్షల ఆర్థిక సహాయం అందినట్లు తెలిపారు. గతంలో రూ.3 లక్షలు, రూ.4 లక్షలు, తాజాగా మరో రూ.4 లక్షలు కలిపి మొత్తం రూ.11 లక్షలు అందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భిక్షం కుటుంబానికి అండగా నిలిచి, వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డిలకు కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు చప్పిడి గోవిందరావు, మాజీ వైస్ ఎంపీపీ చిన్నబోయిన వెంకటనారాయణ, పెద్ద గొల్ల చిన్నబోయిన లక్ష్మీనారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొదిల తిరుపతిరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కందుకూరి వెంకటనారాయణ, 12వ వార్డు డివిజన్ అధ్యక్షుడు మేనాల వెంకటేశ్వర్లు, 12వ వార్డు కాంగ్రెస్ కార్యదర్శి మొర్రిమెకల జగన్ (వీరబాబు), పొదిల రాంబాబు, గొడ్డు గొర్ల వెంకట రవి తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన భరణిపాడు కాంగ్రెస్ కమిటీ



**వేంసూరు ఆగస్టు 11 ప్రజాజ్యోతి** భరణి పాడు గ్రామంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ జన్మదినం సందర్భంగా గ్రామంలో చెట్లు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కూరపాటి శ్రీనివాసరావు (నాని)సర్పంచ్ పర్సా ప్రసాద్ రావు ఉపసర్పంచ్ సింగపోగు లక్ష్మి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందపాటి సత్యనారాయణ రెడ్డి గ్రామ పెద్దలు బొంతు మోహన్ రావు మందపాటి శ్రీధర్ రెడ్డి బాల రాంబాబు కూరపాటి చెన్నకేశవరావు కూరపాటి రాధాకృష్ణ బొంతు చెన్నారావు మందపాటి చిన్న మాధవరెడ్డి మల్లారెడ్డి బొంతు సత్యం మందపాటి అమెరికా రెడ్డిపాల్గొన్నారు

## సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి పుట్టినరోజు సందర్భంగా దిద్దిపూడి గ్రామంలో పిల్లలకు వాటర్ బాటిల్ పంపిణీ చేసిన మట్ట ప్రసాద్



**వేంసూరు ఆగస్టు 11 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం దుద్దిపూడి గ్రామంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి పుట్టినరోజు సందర్భంగా స్కూల్లో చిన్నపిల్లలకు వాటర్ బాటిల్లు పంచిపెట్టడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మట్టా ప్రసాద్ మాట్లాడుతూ మా ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు వాటర్ బాటిల్ పంచడం ఆనందంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు అనేకం గ్రామంలో జరగాలని కోరుతున్నానని మరి ముఖ్యంగా మట్టా రాగమయి మంచి ఆరోగ్యం దేవుడు ప్రసాదించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు విరివిగా పాల్గొన్నారు

# కల్లూరు మండలంలో సేవా స్ఫూర్తితో రాగమయి బర్త్ డే





**కల్లూరు ఆగస్టు 11: ప్రజా జ్యోతి** సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, యువకులు, గ్రామ పెద్దలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహిస్తూ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేయడంతో పాటు భోజనం ఏర్పాటు చేశారు. చిన్న కోరుకొండి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సర్పంచ్ గీత నారపరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డి సుబ్బారావు, కుమ్మర రామారావు, రెడ్డి కృష్ణారావు, కొంగ రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పెద్ద కోరుకొండి ఎంపీయూపీఎస్ పాఠశాలలో సర్పంచ్ దేవరపల్లి నాగమణి, ఉప సర్పంచ్ తోటపల్లి కాంతమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవరపల్లి సత్యంబాబు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరసకట్ల బాలరాజు గ్రామపంచాయతీ కార్యదర్శి వినయ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. ముగ్గు వెంకటాపురం పంచాయతీ పరిధిలోని చైతన్య నగర్ లో యువ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు అనంతరం కేక్ కట్ చేసి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, యువ కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తాళ్లూరు వెంకటాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూర శేషగిరిరావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కల్లూరు మున్సిపాలిటీ 16వ వార్డు అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రీ ప్రైమరీ విద్యార్థులకు వాటర్ బాటిల్స్ బిస్కెట్లు పంపిణీ చేశారు. 16వ వార్డు కౌన్సిలర్ ఉప్పన రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యను ప్రారంభించి ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించడం పై హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ అభిమాన ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు అందించడం అభినందనీయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ప్లేట్స్ మరియు గ్లాస్ ల వితరణ



**మధిర ప్రజా జ్యోతి** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మహాదేవపురం లోని విద్యార్థిని విద్యార్థులకు పుతుంబాక హనుమంత రావు వారి కుమార్తె నవ్య శ్రీ అల్లుడు రామకృష్ణ ల ముద్దుల తనయుడు చిరంజీవి శౌర్య సాయి జన్మదినం సందర్భంగా మంగళ వారం ప్లేట్లు గ్లాస్ లు వితరణ చేశారు వారి దాత్రుత్వం నకు గ్రామం లో ప్రజలు, తల్లి తండ్రులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు లలితకుమారి ఉపాధ్యాయులు కరుణ, స్వాతి, వీణ, లక్ష్మి ప్రియా మరియు గ్రామ పెద్దలు సత్యసాయి సేవా సమితి సభ్యులు సుభాష్ తదితరులు పాల్గొని చిన్నారి కి దీవెనలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసి. వితరణ కు గాను ధన్యవాదాలు తెలియచేసారు.

## చౌడవరం ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే రాగమయి జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమం



**వేంసూరు, ఆగస్టు 11 ప్రజాజ్యోతి** సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం చౌడవరం గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నాగా కాటంరాజు అధ్యక్షతన విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో: చౌడవరం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయల భద్రయ్య, ఒగ్గు సత్యనారాయణరెడ్డి, గొర్ల మాధవరెడ్డి, కొండపల్లి వెంకటరెడ్డి, కొండపల్లి నారాయణరెడ్డి, సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగూరి ప్రభాకర్, ఎల్ఐసీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు ఇయ్యండి సారు..!

- **పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలు విడుదల చేయాలి**



**నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రజా జ్యోతి,:** పంచాయతీ ఆపరేటర్ల కు పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలని ఆపరేటర్ల సంఘం నాయకలు బీ. నవీన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రం లో ఎంపీడీఓ, మండల పంచాయతీ అధికారులకు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పంచాయతీలలో పారదర్శక సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవటంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ. వైద్య ఖర్చుల. ఇంటి అద్దెల కోసం అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతీ నెల వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు షేక్ అప్సర్, టి.సునీత, కె.దివ్య, టి.క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మగా డాక్టరమ్మగా ప్రజల హృదయాలు గెలిచిన నేతగా చిరకాలం జీవించాలని

- **సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వేంసూరు మండల ప్రజలు**



**వేంసూరు ఆగస్టు 11 ప్రజాజ్యోతి** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి జన్మదిన వేడుకలు మండలంలో అట్టహాసంగా జరిగింది వాడవాడలా పల్లె పల్లెలో ఒక పండగ వాతావరణం లాగా మండలంలో వేడుకలా జరిగింది వేంసూరు మండల ప్రజలు మట్టా రాగమయి దయానందుకు ఈరోజు హృదయ పూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనేక గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేశారు మరికొన్ని గ్రామాల్లో మొక్కలు నాటి మంచి కార్యక్రమాలు చేపట్టారు స్కూల్లో పిల్లలకి డ్రస్సులు నోట్బుక్లు వాటర్ బాటిల్ ఇలా అనేక గొప్ప కార్యక్రమాలు ఈరోజు డాక్టర్ మట్టా రాగమయి పుట్టిన రోజు సందర్భంగా చేయడం జరిగింది డాక్టర్ పదవిలో ఉన్నప్పుడు ఒక దేవుడు లాగా ప్రతి కుటుంబంలో కష్టం వచ్చినప్పుడు అమ్మలాగా సత్తుపల్లి నియోజకవర్గానికి సేవ చేయటంలో జననేత లాగా ఇప్పటివరకు ఆమె ప్రస్తావన గొప్పగా జరిగింది ఇంకా అనేక పదవులు అధిరోహించాలని అనేక జన్మదిన వేడుకలు ఇలాగే గొప్పగా జరుపుకోవాలని మండల ప్రజలు మనస్ఫూర్తిగా కోరుతున్నారు మంగళవారం ప్రతి గ్రామంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు ఎక్కడ చూసినా మండలంలో ఆమె పోస్టర్లే మెరిసిపోయాయి ఏ వీధి చూసిన ఆమె జన్మదిని వేడుకలు జరిగాయి చిన్న పెద్ద తేడా లేక అందరూ చాలా ముచ్చటగా మట్ట రాగమయి కి జన్మదిన వేడుకలు చేశారు రాగమయి ప్రజల గుండెల్లో నిలిచారు నిలుస్తూనే ఉన్నారు